ఆంధ్రజ్యోతి

# బెలారస్‌లో ఉన్నత విద్యపై భారత విద్యార్థుల ఆసక్తి : సెర్గియ్




**సమావేశంలో మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు**

బంజారాహిల్స్ : యూరోప్ ఖండంలోని అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటైన బెలారస్ దేశంలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు భారత్‌కు చెందిన విద్యార్థులు ఇటీవల కాలంలో ఆసక్తి చూపిస్తున్నారని న్యూ ఢిల్లీలోని బెలారస్ రిపబ్లిక్ రాయబార కార్యాలయం కార్యదర్శి సెర్గియ్ ట్రాట్స్యుక్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12లోని హోటల్ ఫార్చ్యూన్ వల్లభలో మెడికో అబ్రాడ్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో బెలారస్‌లో వైద్య విద్య అనే అంశంపై విద్యార్థులకు జాతీయ స్థాయిలో అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఔత్సాహిక వద్యార్థులు పాల్గొని మెడికల్ ఎడ్యుకేషన్‌లో ఉన్న అవకాశాల గురించి బెలారస్‌కు చెందిన ప్రఖ్యాత యూనివర్సిటీ గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ వైస్ డీన్ పటాలియా ఎన్ ఉసావాతో నేరుగా మాట్లాడి తమ సందేహాలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెర్గియ్ మాట్లాడుతూ భారత్, బెలారస్ దేశాల మధ్యన ఉన్న దౌత్య సంబంధాలను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు రెండు దేశాల ప్రధాన మంత్రులు ఇటీవలె పలు ఒప్పందాలపై సంతకాలు చేశారని, దాంట్లో భాగంగా భారత్‌కు చెందిన విద్యార్థులకు బెలారస్‌లో నాణ్యమైన వైద్యవిద్యను అందజేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో మెడికో అబ్రాడ్ సంస్థ చైర్మన్ వి.రాజారామన్ తదితరులు పాల్గొన్నారు.